సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17 వ

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,22 జూలై 2024



# ఆదిత్య డిగ్రీ కళాశాలలో గురుపౌర్ణమి వేడుకలు




**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.ఆషాఢ శుద్ధ పౌర్ణమి, వ్యాస పౌర్ణమి అని కూడా అంటారు. ఈరోజు గురువుల్ని గౌరవించి పూజించడం మన సంప్రదాయం. ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన మరియు ప్రార్థనా గీతంతో ప్రారంభమైంది. ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విచ్చేసిన సీనియర్ ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి తేజేశ్వరరావు మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన కాంతులు వెలిగించే గురువులను స్మరిస్తూ వారి బాటలో నడవాలని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదేనని ఉన్నారు. తల్లిదండ్రులకు సేవ చేస్తూ వారి మనసెరిగి ప్రవర్తించడం మహద్భాగ్యం అని తెలిపారు. గురుపౌర్ణిమ ప్రాశస్త్యాన్ని తెలియజేసి, గురు భక్తి వలన కలిగే సమున్నత స్థానాన్ని వివరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల డైరెక్టర్ డాక్టర్‌నాయుడు అభినందించారు. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజహితంగా నడవాలని పిలుపునిచ్చారు. ఉన్నత, ఉత్తమ ఉద్యోగులుగా ఎదగడానికి ఎన్ ఎస్ ఎస్ ను మించిన ప్లాట్ఫారం మరొకటి లేదని తెలిపారు.ఈ కార్యక్రమం నిర్వహించిన విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎల్ దివాకరరావు అభినందించారు.

## గరికిపాటి డవలపర్స్..
# అక్రమాలపై నజర్




- వడిశలేరు పంచాయితీ అవినీతి కార్యదర్శులకు అరదండాలు..
- పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ అవినీతిపై విచారణకు ఆదేశాలు
- విచారణ అధికారిణిగా డిఎల్‌పివో - గ్రీన్ విలేజ్ ఫాం ల్యాండ్ వెంచర్‌లో తారు రోడ్లు, అక్రమ నిర్మాణాల కూల్చివేతకు బృందం నియామకం
- అక్రమాలకు పాల్పడేది ఎవరైనా చర్యలు తప్పవు : డిపివో రాంబాబు
- తారురోడ్లు, సిమెంటు డ్రైన్లు, చుట్టూ ప్రహరీ గోడలు, అంతర్గత నిర్మాణాలు కూల్చివేస్తాం రెండు దఫాలుగా నోటీసులు
- పంచాయితీ నుంచి ఫైనల్ మూడవ నోటీసు నేడు జారీ
- రెరా సంస్థకు ఫిర్యాదులు.. త్వరలో రెరా బృందం తనిఖీలు
- కలెక్టర్ ప్రశాంతికి 'ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ'లో గరికిపాటి డవలపర్స్ అక్రమాలపై నేటి సోమవారం వడిశలేరు యువత ఫిర్యాదు

**డిపివో దాసరి రాంబాబు కీలక ఆదేశాలు**

రెరా, రుడా అనుమతులు లేకుండా గరికిపాటి డవలపర్స్ వారు వడిశలేరు గ్రామంలో సర్వే నెం. 365/3, 367, 369, 370, 371, 373/2, 372/2ఎ, 372/2బి,373/2, 374/2 తదితర వ్యవసాయ భూముల్లో కొంతమేర భూ బదలాయింపు చేసి... చేయని వ్యవసాయ భూమిని నివాస అవసరాలుగా మార్చి అక్రమంగా బరితెగించి నాన్-లేఅవుట్ వెంచర్ 40 యకరాల్లో ఏర్పాటు చేసి యున్నారు.

ఈ అక్రమ వెంచర్‌లో బరితెగించి 30 అడుగుల తారురోడ్లు, సిమెంటు డ్రైన్లు, వ్యవసాయ క్షేత్రం చుట్టూ ప్రహరీ గోడ, మక్కు రాళ్ళతో ప్లాట్లను విడదీసి, ఒక్కో ప్లాటు 18 సెంట్లుగా విడదీసి, ప్రతీ ప్లాటుకు నాలుగు వైపులా సరిహద్దు గోడలు నిర్మించి, అందులో సింగిల్ బెడ్ రూమ్ కాటేజీలను అరాచకంగా నిర్మిస్తున్నారు.

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 2 లో..



అక్రమ నాన్ లేఅవుట్ వెంచర్‌ను తొలగించాలని రెండవసారి పంచాయితీ అధికారులు గరికిపాటి డవలపర్స్‌కు నోటీసులు అందించిన దృశ్యం



అక్రమ నాన్ లేఅవుట్ వెంచర్‌ను తొలగించాలని పంచాయితీ అధికారులు గరికిపాటి డవలపర్స్‌కు నోటీసులు అందించిన దృశ్యం


భూ మార్పిడి లేకుండా వ్యవసాయ భూములను నివాసాలుగా మార్చడంపై గరికిపాటి డవలపర్స్‌ను విచారిస్తున్న తహశీల్దార్

## గురు పౌర్ణమి సందర్భంగా పలువురికి సన్మానం




**అల్లవరం,మేజర్‌న్యూస్ :** అమలాపురం పార్లమెంటు జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో యాళ్ల దొరబాబుఅధ్యక్షతన ఆదివారం సమావేశంజరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీనియర్ బిజెపి నాయకులు ఆర్.వి. నాయుడు పాల్గొని పౌర్ణమి సందర్భంగా పలువురిని సన్మానించడం జరిగింది. వారిలో వేదనబట్ల కళాపూర్ణరావు, వేదనబట్ల సాయిలక్ష్మి, బిజెపి సీనియర్ నాయకుడు ఎర్రమెల్లి పాండురంగారావు, బిజెపి సీనియర్ నాయకులు కర్రి తాతారావు, బిజెపి సీనియర్ నాయకులు జంపన బుచ్చి రాజు, గోకరకొండ గోవిందంని ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే కామాక్షి పీఠంలో కామేష్ మహర్షి ని కూడా సన్మానించడం జరిగింది. సన్మాన సభలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, అమలాపురం అసెంబ్లీ కన్వీనర్ బిఎస్ మూర్తి, బిజెపి రాష్ట్ర నాయకులు చిత్తూరి రాజేశ్వరి, యువ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు శివాజీ, ఉపాధ్యక్షులు జగతా శాంతి, అల్లవరం మండల అధ్యక్షుడు సుంకర సాయి, ఉప్పలగుప్తం మండల అధ్యక్షుడు నల్ల సత్తిబాబు, అమలాపురం టౌన్ ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాస్, పోలవరం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కట్టా నారాయణమూర్తి, బి.ఎస్.వర్మ, సోరపల్లి శివ సునీల్, గణాల సాయి, అడప నాగేంద్ర స్వామి, బుద్ధవరపు రాజు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తటవర్తి వెంకట సుబ్రహ్మణ్యం, ఎం.రేవంత్, సవరపు దుర్గారావు, ఎన్.వి.ఎస్. ఫణి ప్రకాష్,పి.రమణ,అంగాని ధనుంజయ వర్మతదితరులు పాల్గొన్నారు.

## వీరేంద్రకుమార్‌ను క్షేమంగా తీసుకువచ్చేందుకు చర్యలు
**- ఆర్డీవో జి.వి.వి.సత్యనారాయణ**




**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** ఏజంటు చేసిన మోసం వల్ల సౌదీ ఆరేబియాలో అష్టకష్టాలు పడుతున్న యువకుడ్ని భారత రాయబారి కార్యాలయం ద్వారా తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని కొత్తపేట ఆర్డీవో జి.వి.వి.సత్యనారాయణ చెప్పారు. ఇసుకపూడి శివారు మెరకపేటకు చెందిన సరేళ్ల వీరేంద్రకుమార్ మధ్యవర్తి, ఏజంట్ల ద్వారా కతార్‌కు బదులు సౌదీ అరేబియా వెళ్లి మోసపోయిన విషయం తెలిసిందే. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ వి.మహేష్ కుమార్‌ఆదేశాలమేరకు ఆర్డీవో వీరేంద్రకుమార్ కుటుంబ సభ్యులను ఆదివారం కలిసి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వీరేంద్రకుమార్ కథనం సామాజిక మాధ్యమాలు, పత్రికలలో రావడంతో స్థానిక ప్రజాప్రతి నిధులు, రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయ్యారన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కేంద్ర రాయభార కార్యాలయాన్ని సంప్రదించిందని త్వరలో వీరేంద్రకుమార్‌ను క్షేమంగా తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. మీరెవ్వరూ అధైర్యపడొద్దని వీరేంద్రకుమార్ తల్లితండ్రులు సత్తిరాజు, మరియమ్మ, సోదరుడు రవికుమార్లకు భరోసా ఇచ్చారు. ఆయన వెంట తహసీల్దార్ జె.విమలకుమారి. ఆర్ఐ ఎండీ. ఇబ్రహీం, వీఆర్వో సర్పంచ్ తరపట్ల మోహన్సింగ్ బాబురావు, ఎంపీటీసీ ముత్తాబత్తుల ప్రసాంత్, సొసైటీ మాజీ అధ్యక్షుడు బొంతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి అమ్మవారికి ఆషాడం సారె



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అంబాజీపేట ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ఆషాఢ సారెను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘంచే కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. 150 మంది మహిళలు సమకూర్చిన 31 రకాల స్వీట్లు, పండ్లు, వస్త్రాలుతో అమ్మవారికి సారె సమర్పించామన్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో లలితా సహస్రం, పారాయణం చేశారు. అనంతరం మహిళలకు అమ్మవారి సమర్పించిన సారెని పంపిణీ చేశారు.

## సాయిబాబాకు జీడిపప్పు దండ అలంకరణ



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** గురు పౌర్ణమి సందర్భంగా వాకలగరువులో శ్రీ సంతాన సిద్ధివినాయక దత్తాత్రేయ షిరిడీ సాయిబాబాకు స్థానిక భక్తుడు పేరాబత్తుల లక్ష్మినారాయణ (ఆర్టిస్ట్ కల్యాణ్) ఆధ్వర్యంలో 4 కేజీలు, రూ.9 వేలు విలువ గల జీడిపప్పు దండను ఆదివారం అలంకరించారు. అనంతరం భారీ అన్నసమా రాధన చేపట్టారు. బాబాకు అలంకరించిన జీడిపప్పు దండను కమిటీ ఆధ్వర్యంలోవేలం నిర్వహించారు. అలాగే కొర్లపాటివారి పాలెంలో ఉన్న శ్రీ గురుదత్త సద్గురు శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో స్వామివారికి ప్రత్యేక పూజలను చేశారు. చిరతపూడి, గంగలకుర్రు అగ్రహారం, ఇరుసుమండ, పుల్లేటికుర్రు తదితర గ్రామాలలో సాయిబాబాకు ప్రత్యేక పూజలను చేశారు.

## వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** గురు పౌర్ణమి మహా పర్వదినం పురస్కరించుకుని ఆదివారం సామర్లకోట పట్టణ, మండల పరిధిలో షిరిడీ సాయిబాబా ఆలయాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండి సాయి బాబా వారికి పంచామృతాలతో అభిషేకాలు,అర్చనలు,విశేష పూజలు చేశారు.సామర్లకోట పట్టణ పరిధి స్టేషన్ సెంటర్,పెద్ద బజార్ వద్ద సాయిబాబా ఆలయం, వద్దగల బాబా వారి ఆలయంలోను ప్రత్యేక పూజలు నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని బాబా వారిని దర్శించుకున్నారు. పెద్దాపురం ఎమ్మెల్యే తనయుడు నిమ్మకాయల రంగనాగ్, తెలుగుదేశం నాయకులు కుమార స్వామి,కంటే జగదీష్ మోహన్, బడుగు శ్రీకాంత్,గోలి దొరబాబు,నిమ్మకాయల కిరణ్,వల్లూరి దొర తదితరులు స్వామి వారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ స్థానిక రైల్వే కళ్యాణ మండపం ఆవరణలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించగా సుమారు 10వేల మంది అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగిలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్ హెచ్ 516 జాతీయ రహదారికి అనుకుని ఉన్న శ్రీ గురు దత్త షిరిడి సాయిబాబా వారి ఆలయంలో గురు పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 5 గంటల నుండి సాయిబాబా వారికి భక్తులుపాలాభిషేకం చేశారు. భక్తులతో ఆలయం కిటకిట లాడగా సాయి నామస్మరణంతో మారుమ్రోగింది. ఆలయ పురోహితులు భయ్యా భానుమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. మాడా వెంకటేశ్వరరావు, తుపాటి వీర్రాజు, అమ్మాజీ, బివిఎస్‌ఎన్ గుప్తా తదితరులుకార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మాడ సత్యవతి, ఎలిశెట్టి వెంకటలక్ష్మి, ఉమాదేవి, కుమారి, బలబద్రపు వెంకట రమణ, పోతలగంగ బాబు, సావిత్రి, శాంతి కుమారి తదితరులు భక్తులకు అసౌకర్యం కలుగకుండాసేవలు అందించారు.

## కోయ (గోండి) భాషాకు అధికారిక గుర్తింపు ఇవ్వాలి
**- ఏఎస్‌పి, ఏయుఎస్‌పి**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** ప్రపంచ కోయ భాషా దినోత్సవం సందర్భంగా విశ్వ కోయ (గోండి) భాషా దినోత్సవాన్ని ఆశ్రమ ఉన్నత పాఠశాల కొత్తూరు నారాయణపురం ఎటపాక మండలం నందు ఆదివాసి సంక్షేమ పరిషత్ మరియు దాని అనుబంధ సంఘాలైన ఆదివాసి టీచర్స్ అసోసియేషన్, ఆదివాసి ఉద్యోగ సంక్షేమ పరిషత్ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ మాట్లాడుతూ అంతరించి పోతున్న భాషలో కోయ భాష ఒకటి అని,దాన్ని పరిరక్షించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ అయినా యునెస్కో 2019 న విశ్వ కోయ( గొండి ) భాషాలను పరిరక్షణకు ప్రభుత్వాలు కృషి చేయాలని తీర్మాన్నించడం జరిగింది.అప్పటినుండి సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జూలై 21న,ప్రతి గ్రామంలో కోయ భాష దినోత్సవాలు జరుపుతున్నామని,అలాగే కోయ భాషా పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా గుర్తించి,8వ షెడ్యూల్లో చేర్చే కోయ భాషను పరిరక్షించాలని ప్రభుత్వాలను ఆయన కోరారు.ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను మాట్లాడుతూ ఆదివాసీల కోయ భాషా చాలా పురాతనమైనదని, భారత దేశంలో 8 రాష్ట్రాల్లో కోయ భాషను మాట్లాడుతున్నారని, కోయ భాష కు లిపి లేని కారణంగా అంతరించిపోయే భాషలో కోయ భాష ఒకటిగా ఉంది. తెలుగు భాష పరిరక్షణకు ప్రభుత్వాలు ఏ విధంగా కృషి చేస్తున్నా యో అదే విధంగా కోయ భాష పరిరక్షణకు కృషి చేయాలని ప్రభుత్వాలను కోరారు. తదనంతరం కోయ భాషా సాహిత్యం, పద్యాలు, పాటలు, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నూప వారి ఫౌండేషన్ ద్వారా బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు నూఫ అనిల్, ఆదివాసి ఉద్యోగ సంక్షేమ పరిషత్ జిల్లా నాయ కులు తోడెం దేశయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామల శంకరయ్య, ఉపాధ్యాయులు సవలం కన్నారావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
**- సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్**




**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గిరిజన గ్రామాలకు సంబంధించిన ప్రజలు వాగులు దాటేటప్పుడుచాలా అప్రమత్తంగా ఉండాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. రంపచోడవరం మండలం ఐ.పోలవరం, సీతపల్లి కాలువ, గంగవరం మండలం నెల్లిపూడి కాలువ, అడ్డతీగల మండలం పైడిపుట్ట కాలువలను భారీ వర్షాల కారణంగా పొంగుతున్న వాగులను ఆదివారం సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు పడుతున్న కారణంగా వాగులు దాటేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండేలా ముఖ్యమైన కాలువల దగ్గర రెవెన్యూ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కాలువలు పొంగేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలను కాలువ దాటవద్దని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. వర్షాలు తగ్గి, వాగులు తగ్గేవరకు కాలువలు ప్రజలు దాటరాదన్నారు. రంపచోడవరం మండలం పోలవరం కాలువలో ఒక వ్యక్తి కాలువలో దిగుతున్నప్పుడు వెళ్లకుండా ఆపి పోలీసువారికి అప్పగించడం జరిగింది. భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా రోడ్లపై చెట్లు పడిపోయినవాటిని తొలగించేందుకు తాసిల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత ఇంజనీర్లు కలిసి ఎక్కడికక్కడ తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సబ్ కలెక్టర్ వెంట తాసిల్దారులు సత్య సులోచన, నాగమణి, డిప్యూటీ తాసిల్దార్లు బి.రాజు, వీరభద్రరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ జిలానీ తదితరులు పాల్గొన్నారు.నేటి ఐటీడీఏ గ్రీవెన్స్ రద్దు :రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో ఈనెల 22వ తేదీన జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక భారీ వర్షాల కారణంగా ఈ వారం రద్దు చేస్తున్నట్టు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు పడుతున్న కారణంగా సోమవారం జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఈ వారం రద్దు చేయడం జరిగిందని, ఈ విషయాన్ని దరఖాస్తుదారులు గమనించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి విజ్ఞప్తి చేశారు.

## శ్రీ సత్యదేవుని దర్శించుకున్న జ్యోతుల నెహ్రూ



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంకవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దర్శనార్థం జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు శ్రీ సత్యదేవుని సన్నిధికి విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. జ్యోతుల నెహ్రూ దంపతులు శ్రీ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా దేవస్థానం ఏఈఓ దామోర్ల కృష్ణారావు శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు. టెంపుల్ ఇన్స్పెక్టర్ నక్క సత్యనారాయణ పాల్గొన్నారు.

## అన్నదాన భవన నిర్మాణానికి విరాళాల వెల్లువ



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల శ్రీదేవి భూదేవి సమేత వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి ఆదివారం విజయవాడకు చెందిన పకలపాటి మోహన సిద్ధ కిషోర్, అనురాధ దంపతులు రూ.1,05,000 లు; జంగారెడ్డిగూడెంకు చెందిన తాడేమతి సాకేత్ కుటుంబ సభ్యులు రూ.20,116 లు; భీమవరంకు చెందిన దొంగ జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులు రూ.10 వేలు; ఏలూరుకు చెందిన మద్దిపాటి కార్తీక్ కుటుంబ సభ్యులు రూ.11,111 లు; విజయవాడకు చెందిన గంజి ఈశ్వరప్రసాద్ కుటుంబ సభ్యులు రూ.10,116లు; ఆళ్లగడ్డకు చెందిన దుర్గాడ బాల మురళీ ఆచారి పుష్పవతి దంపతులు రూ.10,116 లు విరాళంగా సమర్పించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వామివారి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# న్యాయవాద వృత్తి గౌరవప్రదమైనది

**- జస్టిస్ సాంబశివరావు నాయుడు**



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** న్యాయవాద వృత్తి గౌరవప్రదమైందని జస్టిస్ సాంబశివరావు నాయుడు అన్నారు. రామచంద్రపురం బార్ అసోసియేషన్‌లో న్యాయవాదిగా చేస్తూ న్యాయమూర్తిగా ఉద్యోగం సంపాదించి అంచెలంచలుగా పదోన్నతులు పొంది తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్నత పదవిని చేపట్టిన జస్టిస్ సాంబశివరావు నాయుణ్ణి స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టుల ప్రాంగణంలోనూ, దినవహి బుచ్చిరాజు కళ్యాణ వేదికలో ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ బార్ అసోసియేషన్ నుంచి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన తొలి వ్యక్తి కావడంతో బార్ కార్యవర్గం, సీనియర్ జూనియర్, మహిళ, న్యాయవాదులు, ఆలమూరు, అనపర్తి న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు, స్నేహితులు బంధువులు, పెద్ద ఎత్తున వచ్చి జస్టిస్ సాంబశివరావుకి దుస్సాలువాలు కప్పి జ్ఞాపికలు బహుకరించి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టపడితే ఏ వ్యక్తి అయినా ఈ వృత్తిలో రాణిస్తారని చెప్పారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవి చీమలపాటి మాట్లాడుతూ న్యాయవాదులు ఎప్పటికప్పుడుమారుతున్న న్యాయ శాస్త్రాల్లో మెలకువలు తెలుసుకోవాలన్నారు. దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్‌డాక్టర్‌డి సూర్యప్రకాశ రావు మాట్లాడుతూ భారతదేశంలో న్యాయవ్యవస్థ విశిష్టమైనదని ఆయన కొనియాడారుప్రతిఒక్కరూవృత్తిపట్లగౌరవభావాన్నికలిగి ఉండాలన్నారు .జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన ఒక న్యాయవాది రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానానికిన్యాయమూర్తిగాఎదగడంఅనేది హర్షించదగ్గ దని ప్రతిన్యాయవాది అటువంటి అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు. సమావేశానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి మురళి మోహన్ వెంకట రమణ అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ వాడ్రేవు సభకు అతిథులను ముఖ్య అతిథులను విశిష్ట అతిథులను ఆహ్వానించారు.

సీనియర్ న్యాయవాదులు ఎన్. నాగబాబు, ఉండవల్లి గోపాలరావులు జస్టిస్ సాంబశివరావుని న్యాయవాదులకు పరిచయం చేశారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది కె.సార్వభౌమరావు, విశ్రాంత జిల్లా జడ్జి డిఎల్ కామేశ్వరిలు జస్టిస్ సాంబశివరావు అని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జిల్లా జడ్జి ఎం.మాధురి, సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేశ్వరరావు జూనియర్ సివిల్ జడ్జిలు నిజాం శారద, వి.నాగేశ్వరరావు నాయక్, ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి, బార్ కార్యవర్గ సభ్యులు డిఎస్ఎస్ శర్మ, పలివెల సత్యనారాయణ, వీర రెడ్డి, చక్రవర్తి, సత్యవాణి, పిల్లా పృద్వి, సీనియర్ న్యాయవాదులు మలిడి హరినాథ్ రెడ్డి సర్వారాయుడు, పోలిశెట్టి శ్రీనివాస్, జయశంకర్, ఆర్.వి.జి.సుబ్బారావు, కే.వి.వి. సత్యనారాయణ, ఇనకోటి గంగాధర్, చిప్పాడ గోవిందాచార్యులు, వెలగల నరేంద్ర కుమార్ రెడ్డి, వినయ్ బాబు, నేలపాటి వీరభద్రరావు,సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## చందుర్తిలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు మండలం చందుర్తిలో కొలువైయున్న శ్రీ శిరిడి సాయి మందిర ఆలయ ధర్మకర్తల్లి మండలి అధ్యక్షుడు కోనేటి పెద్దకాపు ఆధ్వర్యంలో ఆదివారం వేకువజాము నుండి గురు పౌర్ణమి సందర్భంగా ఆలయ పండితులు స్వామివారికి ప్రత్యేక విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం శిరిడి సాయి ఆలయ కమిటీ సభ్యులు ఉదయం 10 గంటల నుండి చందుర్తి ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## వల్నరబుల్ పాయింట్లను పరిశీలించిన ఆర్డీవో సదా సాగర్



**రామచంద్రపురం,మేజర్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గం కె.గంగవరం మండలం సుందరపల్లి గ్రామం వద్ద గోదావరి గట్టుపై ఉన్న వల్నరబుల్ పాయింట్లను రామచంద్రాపురం ఆర్డీఓ సుధాసాగర్.. కె.గంగవరం తహశీల్దార్ పీరా రవీంద్రనాథ్ వి.ఆర్.ఓ.కృష్ణసాయి, సర్పంచ్ బేబీ సత్తిబాబు, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుజాగ్రత్త చర్యగా 9 వేల ఇసుక బస్తాలను ఉంచడం జరిగిందని అధికారులు తెలిపారు.

## వాకలగరువులో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** వాకలగరువు ఏటిగట్టు వంతెన వద్ద శ్రీ సంతాన సిద్ధి వినాయక దత్తాత్రేయ షిర్డీ సాయిబాబా 20వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత నెల 2 నుంచి 50 రోజులు పాటు నిర్వహించిన సప్త సప్తాహ ఏకాహ మహోత్సవం గురు పౌర్ణమితో ముగిసింది. ఈ సందర్భంగా భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానికులు పేరాబత్తుల నారాయణరావు కుమారుడు ఆర్టిస్ట్ కళ్యాణ్ తేజ్ చెన్నైలో తయారు చేయించిన జీడిపప్పు దండ సాయిబాబాకి అలంకరించారు.

ఈ దండ భక్తులకు ఆకర్షణగా నిలిచింది. ఈ దండను వేలం పాట నిర్వహించగా ఎ.వేమవరంకు చెందిన భక్తుడు రాకుర్తి నాగముని రూ.8,600లకు పాడుకున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## తోట శివప్రసాద్ కుటుంబానికి ఆర్థికసాయం అందించిన జనసేన



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరు పట్టణానికి చెందిన తోట శివప్రసాద్ ప్రమాదవశాత్తూ మరణించాడు. వారి కుటుంబానికి అండగా ఉండడానికి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుల కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపాయల బీమా చెక్కును జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు, జనసేన పార్టీ కొవ్వూరు పట్టణ అధ్యక్షులు దేగల రాము సమక్షంలో ప్రసాద్ భార్య కనకదుర్గా దేవికి 5 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జే.శివ, గంగుమల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.


## ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** గోదావరి నది పరవళ్ళు తొక్కుతుంది. ఎగువన విస్తారంగా వర్షాలు కురవడంతో ఆదివారం నదిలో ప్రవాహం భారీగా పెరిగింది. గోష్పద క్షేత్రం స్థాన ఘట్టం దిగువ వరుసమెట్లను వరద ముంతెచ్చి ఉధృతంగా ప్రవహిస్తుంది. గోదావరి వరద ఇసుక ర్యాంపులను ముంచెత్తడంతో ఆరికరేవుల, దొండ కుంటరేవు వంటి ర్యాంపుల్లో పడవల సహాయంతో సేకరించిన ఇసుక కొంతమేర కొట్టుకుపోయింది. వరద పెరగడంతో నది తీరం వెంబడి ఉన్న ఇసుక ర్యాంపులలో ఇసుక నిల్వలను ప్రభుత్వం మూడు, నాలుగు రోజులుగా రవాణాకు అనుమతించింది. ఇసుక నిల్వలు నిండుకోవడం వరద పెరగడంతో దాదాపు అన్ని ర్యాంపులు మూతపడ్డాయి. మరోవైపు భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలలో పంటలు ముంపు బారిన పడ్డాయి.

## నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ

**- ఆర్డీఓ సీతారామారావు**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ జె.సీతారామారావు తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలిపారు.

## గరికిపాటి డవలపర్స్...అక్రమాలపై నజర్

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

రెరా,రుడాఅనుమతులు లేకుండాగరికిపాటి డవలపర్స్ వారు వడిశలేరు గ్రామంలోసర్వే నెం.365/3,367,369,370,371, 373/2, 372/2ఎ,372/2బి,373/2,374/2తదితర వ్యవసాయ భూముల్లో కొంతమేర భూ బదలాయింపు చేసి...చేయని వ్యవసాయ భూమిని నివాస అవసరాలుగా మార్చి అక్రమంగా బరితెగించి నాన్-లేఅవుట్ వెంచర్ 40 యకరాల్లో ఏర్పాటు చేసి యున్నారు. ఈ అక్రమ వెంచర్‌లో బరితెగించి 30అడుగులతారురోడ్లు, సిమెంటు డ్రెన్లు, వ్యవసాయ క్షేత్రం చుట్టూ ప్రహరీగోడ, మక్కు రాళ్ళతో ప్లాట్లను విడదీసి, ఒక్కో ప్లాటు 18 సెంట్లుగా విడదీసి, ప్రతీ ప్లాటుకు నాలుగువైపులా సరిహద్దు గోడలు నిర్మించి, అందులో సింగిల్ బెడ్ రూమ్ కాటేజీలను అరాచకంగా నిర్మిస్తున్నారు. భూమార్పిడి2006చట్టప్రకారం చేయకపో యినా, గ్రీన్ విలేజ్ ఫాం ల్యాండ్ పేరుతో నాన్-లేఅవుట్‌ను ఏర్పాటు చేస్తున్నా చర్యలు తీసుకోకుండా వుండడానికిఅప్పటి రెవెన్యూ అధికారు లకు, వడిశలేరు కార్యదర్శికి కొన్ని లక్షల సొమ్ములు, 30 సెంట్ల భూమిని లంచాలుగా ఇచ్చినట్లు బహిరంగంగా చెబుతున్నారు. దీంతో వీరి అక్రమాలనుఅడిగేవారులేకుండాపోయారు. వడిశలేరులో గరికిపాటి డవలపర్స్ అక్రమాలపై సూర్యకు ఫిర్యాదులు రావడంతో అక్షర పోరాటం ప్రారంభించింది. ఎంతోమంది ఫోన్లు చేసి బెదిరించారు.. అయినా లొంగలేదు. న్యాయం వైపు నిలబడి నిజాలను అక్షర రూపంలో వెలుగులోకి తెచ్చింది.. అపూర్వ స్పందన లభించింది. కథనాలతో కదలిన జిల్లా కలెక్టర్ ప్రశాంతి గరికిపాటి డవలపర్స్‌పై కన్నెర్ర చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిపివో దాసరి రాంబాబుని ఆదేశించారు. దీంతో డిపివో రాంబాబు మొత్తం అవినీతిపై విచారణ, తనిఖీ అధికారిణిగా డిఎల్‌పివోను నియమించారు.

ఇప్పటికే రెండు నోటీసులు కూల్చివేతకు ఇన్‌చార్జి కార్యదర్శి సుబ్బారాయుడు గరికిపాటి డవలపర్స్‌కి అందించారు. ఫైనల్ నోటీసు నేడు ఇవ్వనున్నారట... ఈ సందర్భంలో ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో తో మాట్లాడిన డిపివో దాసరి రాంబాబు అక్రమాలపై ఉక్కుపాదం మోపడం ఖాయం అన్నారు. వరదల అత్యవసర విధుల వల్ల కొంచెం సమయం పడుతుం దని.. వరదల నుంచి తేరుకున్న మరుక్షణం గరికిపాటి డవలపర్స్ అక్రమ వెంచర్లను పెద్ద పెద్ద ప్రొక్లైనర్స్‌తో 30 అడుగుల తారు రోడ్లు,ప్రహరీగోడలు,డ్రైన్లను తొలగిస్తామని చెప్పారు. ఏమి జరుగుతుందో వేచి చూద్దాం...

## వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు - బాబా వారికి ప్రత్యేక పూజలు



**పెదపూడి, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాల్లోనూ గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గొల్లలమామిడాడ బోడావారి వీధిలో వెలసిన శ్రీ అభయ గణపతి ఆలయంలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా వారికి, రాజుపాలెం రోడ్లో వెళ్తున్న సాయిబాబా వారికి వ్యాస పూర్ణిమ సందర్భముగా గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం కాకాడ హారతితో ప్రారంభింభమై రుద్ర మహా పంచామృత అభిషేకము, ప్రత్యేక మారేడు గులాబి లిల్లీ పూలతో సహస్రచన పంచ హారతి, బాబా వారికి ప్రత్యేక పూజలు, ప్రతి కలంకరణ నిర్వహించారు. అచ్చియ్యమ్మ బాబా వారికి బహుకరించిన నూతన ఊయలలో సేవ నిర్వహించారు. రాజుపాలెం రోడ్ లో ఉన్న సాయిబాబా వారికి ద్వారంపూడి మైనార్ రెడ్డి, గొలుగూరి వీర వెంకట రెడ్డి, కర్రి గంగాధర రెడ్డి, సబ్బెళ్ల కార్తీక్ రెడ్డి, చింతా వీర సూర్య తరుణశ్రీ తదితరులు ఆధ్వర్యంలో బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. బోడవారి వీధిలోని ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూలతో అలంకరించబడిన రథంలో గ్రామ పుర వీధుల్లో రథోత్సవం నిర్వహించారు భక్తులకు విశేష అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. బాబా ఉత్సవ కమిటీ కన్వీనర్ ద్వారంపూడి యువ రాజారెడ్డి మాట్లాడుతూ బాబా వారికి ఇష్టమైన నాలుగు హారతులు కాకాడ మధ్యాహ్న హారతి సాయంత్రం ధూప్ హారతి శ్రీ అభయ గణపతి భజన భక్త బృందం మేడపాటి సాయిబాబా రెడ్డిచే ప్రత్యేక భజన కార్యక్రమాలు రాత్రికి సేజ్ హారతి పవళింపు సేవ నిర్వహించినట్లు తెలిపారు. విశేషంగా భక్తులు బాబావారిని దర్శించి తీర్థ ప్రసాదములు సేకరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మేడపాటి సాయి బాబా రెడ్డి, ద్వారంపూడి రవితేజ రెడ్డి, నల్లమిల్లి జగదీశ్వర్ రెడ్డి చిర్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సత్తి భగవాన్ రెడ్డి, కర్రి రామకృష్ణారెడ్డి గొలుగూరి తేజారెడ్డి ద్వారంపూడి కృష్ణారెడ్డి సబ్బెళ్ళ సంజయ్ రెడ్డి మేడపాటి వెంకట్ రెడ్డి సాయిబాబా రథోత్సవ సేవకులు భక్తులు బోడా వారి వీధి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి వెంకటేశ్వర స్వామి ఆలయంలో తిరుకళ్యాణ మహోత్సవం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగి శ్రీదేవీ భూదేవీ సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారికి నవ కలశ సహిత తిరుక్కల్యాణ మహోత్సవ కార్యక్రమం సోమవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. స్వస్తి శ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సంవత్సర, ఆషాడ బహుళ ప్రతిపత్, సోమవారము ఉదయం గం 6-00 లనుండి రాజవొమ్మంగిలో వేంచేసి యున్న శ్రీ శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ కళ్యాణ వేంటేశ్వరస్వామి వారికి శ్రవణా నక్షత్రశుభ లగ్నమందు నవ కలశ అభిషేకము, తిరువారాధన, తదుపరి వెంటనే తిరుక్కల్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిపించినున్నట్లు కమిటీ సభ్యులుతెలిపారు. అనంతరం శ్రీవారికి విశిష్ట సేవలు ఉంటాయన్నారు. తీర్థ ప్రసాద గోష్ఠి, శ్రీ వారి కల్యాణోత్సవం అక్షతలు పంపిణీ, మధ్నాహ్నం అన్న సమారాధన ఉంటుందన్నారు. మండలానికి చెందిన భక్తులు ఈ అత్యంత పరమోత్కృష్టమైన శ్రీవారి సేవలో పాల్గొని,అన్నప్రసాదాన్ని స్వీకరించి, తరించ గోరుతున్నాము, వివాహము కాగోరు కన్యలు ఈ కార్యక్రమములో పాల్గొని తరించ వలసిందిగా కోరారు. స్వామివారికి తెల్లవారుజాము నుండీ విశేష ద్రవ్యాలతో అభిషేకములు నిర్వహించడం జరుగుతుందని భక్తులు అభిషేకముల కొరకు ద్రవ్యములు తెచ్చుకోవాలని కల్యాణం తిలకించడానికి వచ్చు భక్తులు తగిన పూజా ద్రవ్యములు వెంట తెచ్చుకోవాలని ఆలయ కమిటీ తెలిపింది.

# ఉధృతస్థాయిలో ప్రవహిస్తున్న శబరి గోదావరి నదులు

**- భయాందోళన చెందుతున్న కూనవరం ప్రజలు**



**కూనవరం, మేజర్ న్యూస్ :** శబరి గోదావరి సంఘమైన కూనవరంలో రెండు నదులు ప్రమాద స్థాయి దాటి ప్రవహించటంతో కూనవరం ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు సరైన సదుపాయాలు లేక పునరావాస కేంద్రాలను నిర్మించకపోవడం వరద బాధితుల సమస్యలను అధికారులు గుర్తించకపోవడం ప్రతం కూనవరం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన ఈ ప్రాంత ప్రజలు ప్రతి సంవత్సరం అనేక ఇబ్బందులు గురవుతున్నారు వరదల సమ యంలో తెలంగాణ ప్రాంతంలో ఉన్నప్పుడు అధికార యంత్రాంగం బాధ్యతగా శబరిజోన్ గోదావరి జోన్ అనే రెండు జోన్లుగా విడగొట్టి సిబ్బందిని లాంచీలపై ఎక్కించుకొని నిత్యవసర సరుకులు వైద్య సిబ్బంది ఇతర అధికారులను ఒక టీంగా ఏర్పాటు చేసుకొని వరద ప్రాంతాల్లో ఏ సమస్య వచ్చినా ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకొని వెళ్లి వెంటనే సమస్య పరిష్కరించేవారు తూర్పుగోదావరి ఏఎస్ఆర్ జిల్లాలో ఈ ప్రాంతాలను కలిపిన దగ్గర నుండి వరదల సమయంలో సేవలందించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం అవుతుంది పునరావాస కేంద్రాల్లో జనరేటర్ల ఏర్పాటు చేసి వరద బాధితులను ఆ ప్రాంతాలకు తరలించి వారికి కావలసిన నిత్యవసర వస్తువులు కిరోసిన్ వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలి గర్భిణీ స్త్రీల కోసం దీర్ఘకాలిక వ్యాధులు సంబంధించిన మందులు ఆ ప్రాంతంలో ఏర్పాటు చేయాలి గతంలో అధికారులు సామాన్యంతో వ్యవహరించి 1986 1990 2006 వరదలను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు ప్రధానంగా అధికారుల సమన్వయం లేకపోవడం ఈ ప్రాంత ప్రజలకు ప్రధానంగా వరద బాధితులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి ప్రజల్లో భయాందోళన గురికాకుండా ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకొని వరదల సమయంలో యంత్రాంగాన్ని నడిపించాలని ప్రజల కోరుకుంటు నారు ప్రైవేటు పడవలను పోలీస్ అధికారులు పర్యవేక్షణలో నడపాలని ప్రజల కోరుతున్నారు.

## మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు

**- దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యాలు ఏర్పాట్లు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ఆషాఢ మాస జాతర మహోత్సవాల సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్నాయి. దీనిలో భాగంగా ఆదివారం వేలాది సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు సమర్పించుకోవడం జరిగింది. దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ్మోహనరావు, ఛైర్మన్ చింతపల్లి బ్రహ్మజీల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా క్యూలైన్‌లో భక్తులకు మంచినీటి సౌకర్యంతో పాటు, చిన్న పిల్లలకు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో పాలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే శానిటేషన్ సిబ్బందితో దేవస్థానం ఆవరణలో మరియు పరిసర ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడం జరిగింది.

## మెర్లపాలెంలో కూలిన వంతెన గోడ

**- రాకపోకలు సాధించేందుకు గ్రామస్తులు ఇక్కట్లు**
**- చిన్నారులు ప్రమాదాలు బారిన పడకుండా తాత్కాలిక రైలింగ్**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని మెర్లపాలెంలో ఆదివారం కాలిబాట వంతెన గోడ కూలిపోయింది. స్థానిక మావుళ్ళమ్మ గుడి సమీపంలో ఉన్న కాలిబాట వంతెన ద్వారా బండారు కాలనీకి చెందిన 400 కుటుంబాల వారు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. కూలిన వంతెన గోడను గ్రామ సర్పంచ్ మెర్ల రాము పరిశీలించారు. గ్రామానికి చెందిన గోపా మనోహర్, ఎరసాని చంద్రయ్యల ప్రోత్సాహంతో కూలిన రైలింగ్ వాల్ వలన చిన్నారులు రాకపోకలు సాగించే సమయంలో ప్రమాదాల బారిన పడకుండా చర్యలు తీసుకున్నారు. బండారు కాలనీ వాసులు రాకపోకలు సాగించే సమయంలో ప్రమాదల బారిన పడకుండాగ్ ఐరన్ పోల్స్‌తో రైలింగ్ ఏర్పాటు చేసి రాకపోకలు సాగించేందుకు తాత్కాలికంగా ఏర్పాట్లు చేశారు.

## స్నానఘట్టాలను పరిశీలించిన కలెక్టర్ ప్రశాంతి



**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** కొవ్వూరు గోష్పక్షేత్రంలోని స్నాన ఘట్టాలను కలెక్టర్ పి.ప్రశాంతి ఆదివారం పరిశీలించారు. గురుపూర్ణిమ సందర్భంగా గోదావరీ నదిలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు భక్తులు రావడం జరుగుందని, గోదావరిలో వరద ప్రవాహం ఉన్న దృష్ట్యా ఎవ్వరూ నదీ స్నానాలకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, తగిన భద్రత కట్టుదిట్టం చెయ్యాలని మునిసిపల్ కమిషనర్‌ను, పోలీసు అధికారులను ఆదేశించారు. అంతకు ముందు గోదావరీ వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించి సబ్ కలెక్టరుకు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, మునిసిపల్ కమిషనర్ డానియల్ జోసఫ్, తహశీల్దార్ ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## వరద పంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన



**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం మండలంలోని వరద బాధిత కుటుంబాలను పరామర్శించడం జరిగింది పర్యటన భాగంగా శబరి కొత్తగూడెం కొండ్రరాజుపేట చిన్నార్కర్ పంద్రాజ్ పల్లి కూనవరం పల్లూరు టేకుబాక కాచవరం గ్రామంలో ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది అలాగే ఒక వృద్ధురాలతో మాట్లాడటం జరిగింది. వారి సమస్యలు అడిగితే తెలుసుకోవడంజరిగింది వరద కుటుంబ బాధ్యతలకు నిత్యఅవసర సరుకులు అందజేయాలని పూర్వసకేంద్రాలకు తరలించే విధంగా సహాయ చర్యలు చేయాలని అధికారులకు తప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బరపాటి ప్రకాశరావు అరుకు పార్లమెంటు అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు ఎక్స్ ఎంపీపీ ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు ఎక్స్ ఎంపీ సోడే రామయ్య చెలికాని ఉమా గడ్డిపాటి ప్రసాద్ హెచ్ రాము ఎస్టీ సెల్ కార్యనిర్వా కార్యదర్శి సోడే మధు గడేసుల రంజిత్ కోక్కిరేణి శ్రీధర్ కొక్కిరేణి ఆదినారాయణ తదితది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
సోమవారం, 22 జూలై 2024


# అన్నవరం సత్యనారాయణస్వామి మహావ్రతం

**– పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు**



**అన్నవరం/జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం దేవస్థానంలో మైసూరుకు చెందిన అవధూత దత్త మణి ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం సత్యనారాయణ స్వామి వారి మహావ్రతాన్ని రెండు రోజులపాటు విశేష పూజలు, ఆవాహనాలు, అర్చనలతో 116 మంది బ్రాహ్మణోత్తములతో నిర్వహించారు. గురు పౌర్ణమి రోజున జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ మాజీ చైర్మన్ జ్యోతుల మణి దంపతులు, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవి హాజరై మహావ్రతంలో పాలుపంచుకున్నారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం తీసుకుని సత్యనారాయణ స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్నవరం రిటైర్డ్ పిఆర్ఓ తులా రాముడు తదితరులు పాల్గొన్నారు.

# శాకంబరీగా నూకాలమ్మ అమ్మవారు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారిని ఆషాఢ మాసం మూడవ ఆదివారం శాకంబరీగా అమ్మవారు దర్శనమిచ్చారు. దేవస్థాన కార్యనిర్వాహణాధికారి తలాటం వెంకట సూర్యనారాయణ పర్యవేక్షణలో భక్తులు, దేవస్థాన సిబ్బంది ఆధ్వర్యంలో శాకంబరీ అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ ఆర్డినెన్సుతో విలీనమైన ఆ 6 గ్రామాల రికార్డులు కార్పోరేషన్ వెనక్కి తీసుకోవాలి

**– అర్బన్ సౌకర్యాలు కల్పించాలి**
**– చీడిగ పౌరసదస్సు డిమాండ్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** గవర్నర్ ఆర్డినెన్సుతో విలీనమైన కాకినాడ అర్బన్ 6 గ్రామాల పంచాయితీ రికార్డులు కార్పోరేషన్ తక్షణమే వెనక్కి తీసుకోవాలని చీడిగ పౌరసదస్సు డిమాండ్ చేసింది. పౌరసంక్షేమ సంఘం పిలుపు మేరకు స్థానిక సచివాలయంలో జుత్తుగ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పూర్వ పంచాయితీ సర్పంచులు, సభ్యులు, ఎంపిటిసి, ఎంపిపి మెంబర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు సమావేశమయ్యారు.

13 ఏళ్లుగా విలీనం కాకుండా అడ్డుపడిన వ్యవస్థల్లో ఏర్పడిన దుస్థితిని ప్రధానంగా ప్రస్తావించారు. కోర్టు వ్యాజ్యాలు ముగిసిన తూరంగి, ఇంద్రపాలెం, చీడిగ, వలసపాకల, వాకలపూడి, రమణయ్యపేట 6 గ్రామాలకు గవర్నర్ ఆర్డినెన్సుతో విలీనం ఆదేశాలున్నప్పటికీ వీటి రికార్డులను పంచాయితీ మెయింటినెన్స్ కోసం వెనక్కి ఇవ్వడం వలన 2017 ఎన్నికల్లో విలీనం వాయిదా పడిందని, కాకినాడ కౌన్సిల్ చివరి సమావేశంలో పంచాయతీ రికార్డులు వెనక్కి తీసుకునే ప్రక్రియ ప్రతిపాదన చేయకపోవడం గ్రామాల అభివృద్ధి



అరుంధతీ నక్షత్రంగా తయారయ్యిందన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పౌరసంఘం కన్వీనర్ ప్రముఖ సామాజికవేత్త దూసర్ల పూడి రమణరాజు మాట్లాడుతూ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికల ముందు ఐక్యకార్యాచరణ జరిగిన రీతిగా ప్రభుత్వ పెద్దలను కలిసేందుకు కాకినాడ 8 అర్బన్ గ్రామాల విలీన సాధన సమితి ఏర్పడుతున్నదని తెలిపారు. గ్రామపౌరుల భాగస్వామ్యంతో పోస్టుకార్డు ఉద్యమం స్థానిక వెతల విజ్ఞాపన గ్రామాలనుండి సిఎం కార్యాలయానికి మోటార్ సైకిల్ ర్యాలీ 42, 48 డివిజన్ల నుండి ఏర్పడిన స్టే వెకేషన్ కు ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేసే అంశాన్ని చర్చించారు.

జి శ్రీనివాసరావు, మహేష్ కుమార్, ఎన్.వి.వి.శ్రీనివాస్, సురేంద్రబాబు, ఎం .వీరబాబు, ఎన్.వేంకట రత్నం, లక్ష్మీనారాయణ, ఎన్.వేంకటేశ్వరరావు, రామయ్య, యు.ఎస్.ఎన్.రెడ్డి, డి.సత్యనారాయణ, నూకరాజు, శ్రీనివాస కుమార్, సూరిబాబు, కె.ఎస్. శంకర్, ఆర్.గోవిందరాజు, అడపా రామవిష్ణు, జి.హరికృష్ణారావు, తొట్టెంపూడి రాజా, అచ్యుత రామయ్య, కె.వి. రమణ, సి.హెచ్.వి.వి. దుర్గాప్రసాద్, రమేష్, జి.శ్రీనివాస్, ఆర్. శ్రీను, ఎన్.రాంబాబు, ఎన్.జోగి రాజు, 42, 48 డివిజన్ల పూర్వ పంచాయితీ ప్రతినిధులు ఎ.సతీష్ గౌడ్, పి.నాగేశ్వరరావు, తూరంగి ప్రతినిధి జోగా అప్పారావు, వలసపాకల ప్రతినిధి సలాది శ్రీనివాస బాబు, వాకలపూడి ప్రతినిధి కొల్లుబోయిన వీరబాబు (అభి), ఇంద్రపాలెం ప్రతినిధి ఎం.విజయ కుమా ర్, పౌర సంఘం కో కన్వీనర్ చింతపల్లి అజయ్ కుమార్ పాల్గొన్నారు. 24న రమణయ్యపేట ఆడబాల ట్రస్ట్ కార్యాలయం వద్ద పౌర సమావేశం జరుగుతుందని ప్రకటించారు.

# పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించిన కమీషనర్ పద్మావతి



**పెద్దాపురం,మేజర్న్యూస్:** పెద్దాపురం పట్టణంలో ఆదివారం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పట్టణంలో పారిశుద్ధ్య సిబ్బంది ఆధ్వర్యంలో చెత్త సేకరణ నిర్వహించడంతో పాటు వైద్య, ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రజలకు అంటువ్యాధులపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు కూడా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని ఆమె సూచించారు. దీనిలో భాగంగా స్థానిక మరిడమ్మ అమ్మవారి ఆషాఢ మాస జాతర మహోత్సవాలలో ఏర్పాటుచేసిన పలు స్టాల్స్‌ను పరిశీలించి, అమ్మకందారులకు పారిశుద్ధ్యంపై పలు సూచనలు చేశారు. ఆమె వెంట మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు, శానిటరీ మేస్త్రిలు రాజుబాబు, శానిటరీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు పిఠాపురంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

**– జిల్లా కలెక్టర్ షాన్ మోహన్**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం మండల స్థాయిలో పిఠాపురం రథాలపేట డా.బిఆర్. అంబేద్కర్ కమ్యూనిటి హాలులో 22, సోమవారం ఉదయం 10:గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన జిల్లా దిగువ స్థాయి అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు ఉదయం 9.30 నిమిషాలకు పిఠాపురం రథాలపేట అంబేద్కర్ కమ్యునిటి హాలులో జరిగే కార్యక్రమానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని విషయాన్ని గమనించాలని ఆయన కోరారు. అదేవిధంగా జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం10:00 గంటల నుంచి 01:00 గంట వరకు యదావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

## ఆదివారం ఉదయం కొవ్వూరు పుష్కర్ ఘాట్లను పరిశీలించిన కలెక్టర్ ప్రశాంతి



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** గురుపూర్ణిమ సందర్భంగా గోదావరీ నదిలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు భక్తులు రావడం జరుగుందని, గోదావరిలో వరద ప్రవాహం ఉన్న దృష్ట్యా ఎవ్వరూ నదీ స్నానాలకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, తగిన భద్రత కట్టుదిట్టం చెయ్యాలని మునిసిపల్ కమిషనర్‌ను, పోలీసు అధికారులను ఆదేశించారు. అంతకు ముందు గోదావరీ వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించి సబ్ కలెక్టరు కు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, మునిసిపల్ కమిషనర్ డానియల్ జోసఫ్, తహశీల్దార్ ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు. అక్కడ నుంచి తాళ్లపూడి మండలం అన్నదేవరపేటకు బయలుదేరి వెళ్ళడం జరిగింది.

## వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు



**పెదపూడి, మేజర్ న్యూస్ :** గొల్లలమామిడాడ బోడావారి వీధిలో వెలసిన శ్రీ అభయ గణపతి ఆలయంలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా వారికి వ్యాస పూర్ణిమ సందర్భముగా గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇంద్రగంటి మూర్తి ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ ఇంద్రగంటి రాజాచే ఉదయం 4:35 లకు కాకాడ హారతితో ప్రారంభించి ఐదు గంటలకు రుద్ర మహా పంచామృత. అభిషేకము ప్రత్యేక మారేడు గులాబి లిల్లీ పూలతో సహస్రచన పంచ హారతి నిర్వహించారు 9 గంటలకు కీర్తిశేషులు వెంకటరెడ్డి గారి జ్ఞాపకార్థం భార్య అచ్చిఅమ్మ చే బాబా వారికి నూతన ఊయల లో సేవ నిర్వహించారు. అనంతరం పూలతో అలంకరించబడిన రథంలో గ్రామ పుర వీధుల్లో రథోత్సవం నిర్వహించారు. భక్తులకు విశేష అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. బాబా ఉత్సవ కమిటీ కన్వీనర్ ద్వారంపూడి యువ రాజారెడ్డి మాట్లాడుతూ బాబా వారికి ఇష్టమైన నాలుగు హారతులు కాకాడ మధ్యాహ్న హారతి సాయంత్రం ధూప్ హారతి, అభయ గణపతి భజన భక్త బృందం మేడపాటి సాయిబాబా రెడ్డిచే ప్రత్యేక భజన కార్యక్రమాలు, రాత్రికి సేజ్ హారతి, పవళింపు సేవ నిర్వహించారు. విశేషంగా భక్తులు బాబావారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించినట్లు యువ రాజారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మేడపటి సాయి బాబా రెడ్డి ద్వారంపూడి రవితేజ రెడ్డి నల్లమిల్లి జగదీశ్వర్ రెడ్డి చెర్ల లక్ష్మీనారాయణ రెడ్డి సత్తి భగవాన్ రెడ్డి కర్రి రామకృష్ణారెడ్డి గొలుగూరి తేజారెడ్డి ద్వారంపూడి కృష్ణారెడ్డి సబ్బెల్ల సంజయ్ రెడ్డి మేడపాటి వెంకట్ రెడ్డి సాయిబాబా రథోత్సవ సేవకులు, భక్తులు, గోదావరి వీధి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వ్యవస్థ

**– 9.30.కి డయల్ యువర్ కమిషనర్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం పదిన్నర గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు తెలిపారు. స్థానిక శారదా దేవి ఆలయం సమీపంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజల నుంచి నేరుగా సమస్యలపై వినతులు స్వీకరిస్తామన్నారు. అలాగే ఉదయం 9:30 నుంచి పదిన్నర వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామన్నారు. కార్పొరేషన్ కార్యాలయ ఫోన్ నెంబర్ 0884-2357800కు సమస్యలు తెలియజేయవచ్చునని కమిషనర్ సూచించారు. డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చునని కమిషనర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.

## దత్తుని ఆలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు




**అన్నవరం, మేజర్ న్యూస్ :** ఆది గురువు బ్రహ్మ విష్ణు మహేశ్వర త్రిమూర్త్యాత్మక స్వరూపుడు, ఆది గురువు జ్ఞాన ప్రదాత, శ్రీ గురు దత్తాత్రేయ స్వామివారి దేవాలయంలో శ్రీ సత్య దత్త వైదిక సమాఖ్య ఆధ్వర్యంలో ఆషాఢ శుద్ధ పౌర్ణమి "గురు పౌర్ణమి" సందర్భంగా దత్తుని ఆలయంలో విశేష పూజా కార్యక్రమములు నిర్వహించడం జరిగినది. దత్తాత్రేయ స్వామివారికి ప్రాతఃకాలార్చన, అనంతరం భక్తులు గోత్రనామములతో దత్తుని మూలమూర్తికి పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన, పుష్పార్చన, దత్తుని మూల మంత్రములతో హోమము నిర్వహించారు. దత్తునికి అత్యంత ప్రీతికరమైన అన్న ప్రసాద వితరణ (అన్నదానం) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రదోషకాలంలో పుష్పార్చన, పంచ హారతి సేవ, పల్లకీ సేవ, దత్త నామ సంకీర్తన, పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారని శ్రీ సత్య దత్త వైదిక సమాఖ్య అధ్యక్షుడు మహేంద్రవాడ జగదీష్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారణాసి సుబ్రహ్మణ్య శర్మ, భమిడిపాటి రామకృష్ణ శర్మ, కిషోర్ శర్మ, అల్లంరాజు పవన్ కుమార్ శర్మ పాల్గొన్నారు.

## ఆదిత్యలో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు



గండేపల్లి, మేజర్ న్యూస్ : ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా ఆదిత్య విశ్వవిద్యాలయంలో గల శ్రీ శిరిడీ సాయి బాబా ఆలయం లో ఆదిత్య విద్యా సంస్థల అధినేతలు డా.నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్మీ రాజ్యం దంపతుల ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు, ప్రత్యేక హారతులతో పూజలు నిర్వహించారు. ప్రభాత సేవ,ఏకవార రుద్రాభిషేకం,హారతి, నీరాజన మంత్రపుష్పం తదితర పూజా విధులు బాబాకు ప్రత్యేక అర్చన జరిపారు.

ఈ కార్యక్రమంలో ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా. ఎన్. సతీష్ రెడ్డి శృతి రెడ్డి దంపతులు, కార్యదర్శి ఎన్. కృష్ణ దీపక్ రెడ్డి,డా. సుగుణ రెడ్డి దంపతులు మరియు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రోచాన్స్ లర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, ఆదిత్య యాజమాన్యం కుటుంబ సభ్యులు వివిధ కళాశాలల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ, శ్రీరామ్ శర్మ, ఆధ్వర్యంలో పూజా విధులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## గురు పౌర్ణమి సందర్భంగా ముక్కామల సాయిబాబా ఆలయం వద్ద అన్నసమారాధన

**– గురుసేవక్ ఏ. లలితకుమారిచే పూజలు, గ్రామసంకీర్తన**
**– చిట్టూరి జానకిరామ్ భానుమతి దంపతుల ఆధ్వర్యంలో వేడుకలు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** ముక్కామల గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగా జులై 21వ తేదీ ఆదివారం సాయిబాబా ఆలయం వద్ద గురుసేవక్ ఏ లలిత కుమారి నేతృత్వంలో చిట్టూరి జానకిరామ్ భానుమతి దంపతుల ఆధ్వర్యంలో సాయినామ సంకీర్తనలు భజనలు పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి సంకీర్తనలు లో పాల్గొన్నారు. గురు పూర్ణిమ మరియు సాయి మందిర వార్షికోత్సవం సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర సీతారామ లక్ష్మణ ఆంజనేయ దత్తాత్రేయ సహిత శ్రీ శిరిడి సాయిబాబా వారి పూజా కార్యక్రమాలు ఉదయం కాకడ హారతి తదుపరి సుప్రభాత సేవ తదుపరి అభిషేకాలు ఉచిత సామూహిక సాయి సత్య వ్రతాలు జరిగాయి. పూజ్య గురుదేవులు శ్రీ అమ్ముల సాంబశివరావు రచించిన శిరిడి సాయిబాబా వారి జీవిత చరిత్ర నుండి సత్సంగం ప్రవచనాలు నిర్వహించారు. తదుపరి భారీ అన్న సమరాధన కార్యక్రమం నిర్వహించారు.

# ప్లాస్టిక్‌రహిత బ్యాగుల ఉత్పత్తే మా లక్ష్యం

**– ప్రభుత్వం మమ్మల్ని ఆదుకుంటే మరింతగా ఎకో ఫ్రెండ్లీ బ్యాగ్స్ అందిస్తాం**
**– మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం**
**– క్లాత్ బ్యాగ్స్ పేపర్ బ్యాగ్స్ తయారీ మా ప్రత్యేకత**



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఖండవల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ తులసి బ్యాగ్ ఇండస్ట్రీస్ స్థాపించిన కొద్దికాలానికె ప్లాస్టిక్ రహిత ఎకో ఫ్రెండ్లీ క్లాత్ బ్యాగులు, పేపర్ బ్యాగ్స్ తయారు చేస్తూ సమాజానికి ఎంతోకొంత ఉపకరించడంతోపాటు పదిమందికి ఉపాధి కల్పించడమే ధ్యేయం గా ఈ సంస్థను స్థాపించి అనేక వ్యయ ప్రయాసలు కోర్చి ఈ చిన్న తరహా పరిశ్రమను లాభాపేక్ష లేకుండా నడుపుతున్నామని సంస్థ యజమాని కేతా దీప్తి తులసి మేజర్ న్యూస్ కు తెలియజేశారు. జూలై 21వ తేదీ ఆదివారం ఖండవల్లిలో చిన్న తరహా పరిశ్రమగా పనిచేస్తున్న లక్ష్మీ తులసి బ్యాగ్ వర్క్స్ ను సందర్శించినప్పుడు దాని యజమాని దీప్తి తులసి తమ సంస్థ నిర్వహణలో సాధక బాధకాలను మేజర్ న్యూస్ తో పంచుకున్నారు. తాను ఈ సంస్థను 2020 వ సంవత్సరంలో ప్రారంభించాను అని దీనికి సంబంధించిన మెటీరియల్ ఢిల్లీ నుండి కొంత విజయవాడ నుండి కొంత కొనుగోలు చేస్తూ ఉంటానని ఆమె అన్నారు. ఈ చిన్న తరహా పరిశ్రమకు సంబంధించిన బ్యాగ్స్ తయారీ యంత్రాలు కోయంబత్తూర్ నుండి కొనుగోలు చేసాము అని అన్నారు. చిన్న తరహా కుటీర పరిశ్రమగా మొదలుపెట్టిన తమ సంస్థ ఈరోజు సుమారు పదిమందికి ఉపాధి కల్పించే స్థితికి చేరుకుందని ఆమె అన్నారు. మన జిల్లాలోనే కాక పరిసర ప్రాంతాలలో మందుల షాపులకు, ఫాన్సీ షాపులకు, బట్టల షాపులకు కావలసిన వివిధ రకాల క్లాత్ బ్యాగులు పేపర్ బ్యాగ్స్ వారి కోరిక మేరకు వారికి నచ్చిన విధంగా వారి అవసరానికి ఉపయోగపడే విధంగా చేసి ఇస్తామని ఆమె అన్నారు. మేం తయారు చేసే బ్యాగులపై వారికి కావలసిన పేర్లు ఫోటోలు ముద్రించి ఇస్తామని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్లో నూతన ప్రభుత్వం వచ్చిన సందర్భంలో జనసేన అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనల మేరకు గ్రామాల్లో కూడా ప్లాస్టిక్ బ్యాగులు వాడకం పై వ్యతిరేకత పెరుగుతుందని ప్లాస్టిక్ రహిత బ్యాగుల కోసం తమను స్థానికంగా ఉండే కొన్ని సంఘాల వారు సంప్రదిస్తున్నారని ఎకో ఫ్రెండ్లీ బ్యాగులుగా జ్యూట్ బ్యాగులు గాని క్లాత్ బ్యాగులు కానీ పేపర్ బ్యాగులు కానీ గ్రామాల్లో పంచడానికి కొద్దిమంది ముందుకు వస్తున్నారని అటువంటివారు తమను సంప్రదిస్తే నాణ్యమైన ఉత్పత్తులను మేము వారికి అందించగలమని ఆమె అన్నారు. తాము తమతో పాటు పనిచేసే పదిమంది మహిళలు తమకుటుంబాలను చూసుకుంటూ వేరేచోట పనిలోకి వెళ్లలేక ఓ కుటీర పరిశ్రమగా మొదలుపెట్టామని దీనికి ప్రభుత్వ సహాయంగా సబ్సిడీలు లభిస్తే మరింతగా సమాజానికి ఉపయోగపడే ఉత్పత్తులను అందిస్తూ వ్యాపారాన్ని విస్తరిస్తామని ఆమె అన్నారు.

# దశదిశ నిర్దేశించే తాత్వికుడు గురువు

**– ఆధ్యాత్మిక పీఠాధిపతి ఉమర్ ఆలీషా**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మానవుడు గురు మార్గాన్ని అనుసరించి ప్రయాణం చేసినట్లయితే జీవన మనుగడలో మంచి పొందే అవకాశం ఏర్పడుతుందని, మానవుని జీవన విధానానికి దశ దిశ నిర్దేశించే తాత్వికుడు గురువు అని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం పిఠాపురం కాకినాడ రోడ్డు నందలి పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఆలీషా ప్రసంగించారు.

గురువును పూజిస్తూ గురువు ఔన్నత్యాన్ని గ్రహిస్తూ గురుతత్వాన్ని పొందిన మానవుడు జీవన తత్వంలో వాటిని అలవర్చుకోవాలని అన్నారు. గురు మార్గాన్ని అనుసరించి ప్రయాణం చేసినట్లయితే జీవన మనుగడలో మంచి విషయాలు పొంది తరించే అవకాశం ఏర్పడుతుందని వెల్లడించారు. వృక్షో రక్షతి రక్షితః అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని పాటించాలని పేర్కొ న్నారు. పీఠం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆలీషా ప్రారంభించారు. పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు కుటుంబ సభ్యులతో కలిసి పీఠాధిపతికి వెండి పాదుకలు సమర్పించి పాదపూజ నిర్వహించారు.

నిరుపేదలకు కుట్టుమిషన్లు, మరియు పక్షుల ఆహారం కొరకు ధాన్యపు కుచ్చులను సభలో పంపిణీ చేసారు.ఈ సందర్భంగా అహ్మద్ ఆలీషా, రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి. రామారావు, మెడికల్ ఆఫీసర్ దుర్గరాజు, పిఠాపురం మున్సిపల్ కమిషనర్, ఎం.కనకారావు దంపతులు, పిఠాపురం పట్టణ సీఐ శ్రీనివాస్, టిడిపి సీనియర్ నేతలు మాజీ ఎమ్మెల్యే వర్మ, వాసిరెడ్డి యేసుదాసు తదితరులు పీఠాధిపతిని దర్శించుకున్నారు. సభలో పీఠం సభ్యురాలు ఎ.ఉమ పర్య వేక్షణలో పీఠం సభ్యులు ఆల పించిన కీర్తనలు సభికులను రంజింప చేసాయి. ఈ సందర్భంగా 207 మంది నూతనంగా మంత్రోపదేశం పొందారు. ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ, సెంట్రల్ కమిటీ సభ్యులు ఎవివి సత్యనారాయణ, ఎన్ టివి వర్మ, పింగళి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ బ్యాంకు ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రశాంతి



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ది రాజమహేంద్రవరం ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌కు శనివారం జరిగిన ఓటింగ్ లెక్కింపు ఎస్ కే వి టి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అత్యంత పగడ్బందీగా నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం స్థానిక ఎస్ కే వి టి డిగ్రీ కళాశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో భాగంగా ఓట్ల లెక్కింపు అత్యంత జాగ్రత్తగా లెక్కించవలసి ఉందన్నారు.

మొత్తం 74,585 మంది ఓటు హక్కు కలిగి ఉండగా , వారిలో 25.31 శాతం సుమారు 18,800 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు వివరించారు. ఇందు కోసం తగిన సిబ్బందిని నియమించుకున్నట్లు తెలిపారు. ఎక్కడ ఎటువంటి ఆటంకాలు లేకుండా లెక్కింపును అత్యంత పకడ్బందీగా చేపట్టాలన్నారు. పూర్తి స్థాయిలో పోలీసు బందోబస్తు మధ్య నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట రాజమండ్రి ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి, డి సి వో ఆర్. శ్రీరాములు నాయుడు, ఎన్నికల అధికారి వి కృష్ణ కాంత్, డీ ఎస్పీ విజయ పాల్, ఇతర అర్బన్ బ్యాంకు అధికారులు, కౌంటింగ్ సిబ్బంది ఉన్నారు.